

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

శుక్రవారం 31 అక్టోబర్ 2025 | పేజీలు : 10




### బీసీ రిజర్వేషన్ కోసం తెలంగాణ ఉద్యమం లాగా మరో ఉద్యమం జరగబోతుందా...?

# స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయా?

- గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సభ్యుల అనుచరులకే ఇండ్లు మంజూరు చేశారని అమాయక ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం,
- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోతుందని నిరుపేద ప్రజలు కాంగ్రెస్ పై దుమ్మెత్తి పోస్తున్నారు - బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుపడుతుంది ప్రభుత్వమే నా
- బి సీ రిజర్వేషన్ల అడ్డుకునేందుకు మంత్రుల హస్తం ఎవరిది ఉంది
- తెలంగాణ ఉద్యమం తరహాలో మరో బీసీ ఉద్యమం మొదలవుతుందా
- పీసీ ఉద్యమం ఉధృతం అవుతే రైలు రోకో లాంటి బందులు చేపట్టనున్నారా



మిగతా 2లో





## నేడు జోగిపేటలో 'రన్ ఫర్ యూనిటీ'

**అందోలు, అక్టోబర్30, (ప్రజాజ్యోతి):** రాష్ట్రీయ ఏక్తా దివస్ పురస్కరించుకొని నేడు జోగిపేటలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జోగిపేట ఎస్సై పాండు ఓ ప్రత్యేక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ మొట్టమొదటి హెూంశాఖ మాత్యులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఈ రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం జోగిపేట పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రన్ ఫర్ యూనిటీ సంగుపేట అండర్ పాస్ బ్రిడ్జి వద్ద శుక్రవారం ఉదయం 6 గంటలకు ప్రారంభమై అందోల్ మీదుగా జోగిపేట పోలీస్ స్టేషన్ వరకు కొనసాగుతుందని అన్నారు. ఐక్యతను చాటి చెప్పేందుకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు ముఖ్యంగా యువకులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.


### జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన

## బియ్యం బహిరంగ వేలం

**సంగారెడ్డి , అక్టోబర్ 30 ,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేయబడుతున్న బియ్యాన్ని అక్రమంగా వ్యాపారం చేస్తున్న వ్యక్తుల నుండి జప్తు చేయబడి గోదాములలో నిల్వ ఉంచిన బియ్యం సుమారు 3,872.05 క్వింటాళ్ల సరుకు యేలా వున్నదో అలా పద్ధతిన తేదీ 11.11.2025 సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి , నేడు ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచి ఆసక్తి కలిగిన వారు ప్రభుత్వ ఎక్సైజ్ శాఖ గుర్తింపు పొందిన బీవరేజెస్ మరియు డిస్టిలరీ సంస్థల ప్రతినిధులు (ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖల ద్వారా ఆమోదం పొందిన వారు మాత్రమే) తమ సీల్డ్ కోటేషన్లు మరియు సంబంధిత పత్రాలను సమర్పించవలసిందిగా కోరారు. కోటేషన్లు తేదీ 11.11.2025 సాయంత్రం 3:00 గంటల వరకు స్వీకరించబడతాయి. ప్రతినిధుల సమక్షంలో కోటేషన్లు తెరచి పరిశీలించబడతాయి, అదే రోజు సాయంత్రం 4:00 గంటలకు బహిరంగ వేలం నిర్వహించబడుతుంది. వేలానికి సంబంధించిన పూర్తి వివరాలకు జిల్లా పౌర సరఫరాల శాఖ కార్యాలయములో సంప్రదించ వచ్చని జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ ) మాధురి తెలిపారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ నిర్వహణ..

**కల్హ ర్. 30.అక్టోబర్. ప్రజా జ్యోతి...** సంగారెడ్డి జిల్లాలోని కల్హ ర్లో రన్ ఫర్ యూనిట్ కార్యక్రమానికి అందరూ హాజరు కావాల్సిందిగా కల్హేర్ ఇంచార్జి ఎస్సై నారాయణ తెలిపారు. యువతీ యువకులు, వృద్ధులు, స్వచ్ఛంద సంస్థలు వక్తలు పాల్గొని రన్ ఫర్ యూనిట్ పాల్గొని దిగ్విజయంగా నిర్వహించడానికి సహకరించగలరని కోరుచున్నారు స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి రన్ ఫర్ యూనిట్ యాత్ర ప్రారంభిస్తారని సకాలంలో చేరుకుని పాలకులను దల్చిన వారి అందరికీ ఆహ్వానిస్తున్నామని పోలీస్ శాఖ కల్హ ర్ ఏఎస్ఐ నారాయణ తెలిపారు.



## బాధితులకు ఎల్ వో సి అందించిన ఎమ్మెల్యే



కొల్చారం (ప్రజాజ్యోతి) అక్టోబర్ 30: ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసేందుకు తను ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని నర్సాపూర్ శాసనసభ్యులు వాకిటి సునీతా లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామానికి చెందిన మర్కంటి విట్టల్ కు మోకాళ్ళ ఆపరేషన్ కోసం నిమ్స్ హాస్పిటల్ చికిత్స కోసం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కలిసి సహాయం కోరగా ఆమె సహకారంతో ఆపరేషన్ కోసం ఎల్ఓసి లక్ష పదివేల రూపాయలు 1,10,000 మంజూరు అయింది. డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మాజీ ఇంద్రసేనారెడ్డి, వైస్ ఎంపీపీ మాజీ సంగమేశ్వర్ , సొసైటీ వైస్ చైర్మన్ గంగాపురం నర్సా గౌడ్, టిఆర్ఎస్ యూత్ యువ నాయకులు గడ్డమీద సతీష్ ,దొర ప్రవీణ్ కుమార్ గౌడ్ , మాజీ ఎంపిటిసి సంఘమొల్ల నారాయణ తదితరులు ఉన్నారు.

## సదాశివపేట నుండి మాలపాడు గ్రామము వరకు రోడ్డు బాగు చేయాలి



సదాశివపేట' అక్టోబర్ 30(ప్రజాజ్యోతి):సదాశివపేట మండలం పరిధిలోని మాలపాడు గ్రామము వరకు తారు రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి.దారి పొడవున తారు రోడ్డు లేచిపోయింది. దీంతో ప్రయాణికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారు.అని ప్రజలుఆరోపణలు చేస్తున్నారు.పలుసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు చెప్పిన స్పందించటం లేదని అంటున్నారు.రోడ్డుకు ఇరు వైపుల భారీ ఎత్తులో ముండ్ల చెట్లు కూడా పెరుగుతున్నాయి. రోడ్డుకు కమ్మేస్తున్నాయి.ఈ రోడ్డుద్వార ప్రయాణించాలంటే ప్రజలు జంకుతున్నారు. ఎదురెదురుగా వాహనాలు వస్తే సైడు తీసుకోలేని పరిస్థితి తయారైంది.దీంతో ప్రమాదాలు జరుగుతూ ప్రాణాలను కోల్పోయిన పరిస్థితులున్నాయి అని ఈ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వాల నిర్లక్ష్యము చేయడం వల్లనే రోడ్డు భాగుచేయటము లేదని ప్రజల ప్రాణాలు కోల్పోయిన కనికరము లేదని ప్రజలు స్థానిక ఎమ్మెల్యే చింతాప్రభాకర్ ను విమర్శిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని రోడ్డు బాగుచేసి ప్రజలకు ప్రమాదాలు జరుగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

# కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### మాసానిపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఐకెపి డిపిఎం రమేష్ బాబు

**అందోలు, అక్టోబర్ 30, (ప్రజాజ్యోతి):** దళారులను నమ్మి మోసపోకుండా రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకోవాలని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మాసానిపల్లిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా ఐకెపి డిపీఎం రమేష్ బాబు అన్నారు. గురువారం ఆందోల్ మండలం లోని మాసానిపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని డిపిఎం రమేష్ బాబు ఏపీఎం దేవేందర్, సీసీ రామయ్య లతో కలిసి ప్రారంభించారు. అనంతరం డిపిఎం రమేష్ బాబు రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని తేమ శాతం 17 వచ్చేవరకు ఆరబెట్టాలని, తాలు లేకుండా చూసుకోవాలని అన్నారు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర




కే రైతులు తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చు అన్నారు. గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటైన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు పండించిన ధాన్యాన్ని ప్రైవేట్ వ్యక్తులకు అమ్మి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నారాయణ, మాజీ ఎంపిటిసి జనార్ధన్, ఆత్మ కమిటీ డైరెక్టర్ అశోక్, బిఆర్ఎస్ నాయకులు సత్యనారాయణ, ఐకెపి సిబ్బంది వివో ఏ లాయక్ అలీ, గ్రామ సమాఖ్య సంఘం సభ్యులు అంజమ్మ, మంజుల గ్రామస్తులు రాజు, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

### బీసీ రిజర్వేషన్ కోసం తెలంగాణ ఉద్యమం లాగా మరో ఉద్యమం జరగబోతుందా...?

# స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయా?

- గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు కమిటీ సభ్యుల అనుచరులకే ఇండ్లు మంజూరు చేశారని అమాయక ప్రజలను మోసం చేసిన ప్రభుత్వం,

- జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోతుందని నిరుపేద ప్రజలు కాంగ్రెస్ పై దుమ్మెత్తి పోస్తున్నారు

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు అడ్డుపడుతుంది ప్రభుత్వమే నా



**మనోహరాబాద్, అక్టోబర్ 30 ( ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థ ఎన్నికలు జరుగుతాయా బిసి 42% రిజర్వేషన్లకు ప్రభుత్వమే అడ్డుపడుతుందా అని పలువురు బీసీ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆరోపణలు చేస్తున్నారు. బిసి రిజర్వేషన్ల అడ్డుకునేహస్తం ఏ మంత్రులదిఉన్నదో మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ బీసీ సామాజిక వర్గ ప్రజలు రేవంత్ రెడ్డి సర్కారు చేతగాని ప్రభుత్వం అని మండిపడుతున్నారు. తెలంగాణ సాధన కోసం చేసిన ఉద్యమం బిసి రిజర్వేషన్ల కోసం మరో ఉద్యమం మొదలు కాబోతుందా అని పలువురులో చర్చనీ అంశంగా మారింది. తెలంగాణ ఉద్యమం తరహాలో రైలు రోకో ప్రభుత్వ బీసీ ఉద్యోగుల పెన్డౌన్ లాంటి ఉద్యమాలకు రేవంత్ రెడ్డి సర్ గారు తెర చూపనుందా అని రాష్ట్రంలో పలువురు బీసీ నాయకులు ఉద్యమాలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచి రెండు సంవత్సరాలు కావస్తున్న స్థానిక సంస్థ ఎన్నికల నిర్వహించకపోవడం గ్రామాల అభివృద్ధికి కుంటుపడడం కాంగ్రెస్ ప్రభుత్వమే నిదర్శనమని బీసీ నాయకులు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలవకుండా బొంద పెడతామని ప్రభుత్వంపై పలు విమర్శలు చేస్తున్నారు. మళ్లీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వమేలే చేతకాకపోతే ప్రభుత్వం నుంచి వైదొలగాలని ఇందిరమ్మ ఇళ్ల పేరుతో నిరుపేదలకు ఇవ్వాల్సిన ఇళ్లను గ్రామాల్లో కమిటీ సభ్యులుగా ఏర్పాటు చేసిన అనుచరులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని గ్రామాల్లో ఉండే పేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడుతున్నారు. మెదక్ జిల్లా మనోహరాబాద్ మండల వ్యాప్తంగా ఏ గ్రామానికి ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయో అధికారులు ఇప్పటివరకు లెక్క తేల్చలేరని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యే ముందు గ్రామసభలు ఏర్పాటు చేయకుండానే ఇందిరమ్మ ఇండ్లు ఎలా మంజూరయ్యాయి అని నిరుపేద ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు. స్థానిక సంస్థ ఎన్నికలకు బరిలో ఉన్న నాయకులు ఓటు వేసి గెలిపించమని ఏం ముఖం పెట్టుకొని అడుగుతారని పలు గ్రామాల నిరుపేద ప్రజలు ప్రభుత్వంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## భారతీయ కళాకారు సంఘం యూనియన్ లో ప్రచార కార్యదర్శిగా గుద్దేటి ఆంజనేయులు




**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 30:** ఆల్ ఇండియా యూనియన్ భారతీయ కళాకార సంఘం యూనియన్ లో తెలంగాణ నుంచి గుద్దేటి ఆంజనేయులు ను భారతీయ కళాకారు సంఘం యూనియన్ లో ప్రచార కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది,శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామానికి చెందిన ఆంజనేయులుకు సోషల్ మీడియా,చరవాణి ద్వారా మండల ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు,ఈ ప్రోగ్రాం ఉత్తం ప్రదేశ్ ఝూన్సీలో జరిగింది,ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ ప్రచార కార్యదర్శిగా ఎన్నుకు న్నందుకు ఆల్ ఇండియా కళాకారు సంఘానికి కృతజ్ఞతలు తెలిపారు, తనపై మరింత బాధ్యత పెరిగిందని కళాకారు సంఘం అభ్యున్నతికి మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.

## వృద్ధుల పట్ల చిన్న చూపు తగదు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య



**సంగారెడ్డి , అక్టోబర్ 30 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని సందర్శన జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. భవానిచంద్ర ఆదేశాల ప్రకారం ఈ రోజు ది నెస్ట్ వృద్ధాశ్రమన్ని, అమీనాపూర్ నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య తనికి నిర్వహించటం జరిగినది.ఈ తనికి లో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ వృద్ధుల పట్ల చిన్న చూపు చూడకుండా వాళ్ళ యొక్క బాగోగులు చూసుకుంటూ వారిని గౌరవంగా చూడాలి అన్నారు. అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తెలిపారు. న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు. ఈ తనికి లో వృద్ధులు, ది నెస్ట్ వృద్ధాశ్రమమం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి




**వెల్దుర్తి ప్రజాజ్యోతి అక్టోబర్ 30** వెల్దుర్తి మండలంలోని బండపోసనపల్లి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామస్తులకు పౌర హక్కుల ప్రాముఖ్యత, రాజ్యాంగం ద్వారా లభించే సమానత్వం, స్వేచ్ఛ, వివక్ష రహిత హక్కులపై అవగాహన కల్పించారు. గ్రామస్తులు తమ పౌర హక్కులు ఉల్లంఘించబడిన సందర్భాల్లో వెంటనే పోలీసు లేదా రెవెన్యూ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై రాజు తో పాటు రెవెన్యూ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ముగ్గురు దొంగల అరెస్టు రిమాండ్

### అల్లాదుర్గం సీఐ రేణుకా రెడ్డి

### చాకచక్యంగా దొంగలను పట్టుకున్న పోలీసులు



**మెదక్ (ప్రజాజ్యోతి ) అక్టోబర్ 30 :** డీజిల్ దొంగతనం చేస్తున్న దొంగలను శంకరంపేట్ పోలీసులు చాకచక్యంగా చేదించారు.?

యువకులు చదువుమని చెడు అలవాట్లకు బానిసయి దొంగతనం అలవాటు పడిన నేరస్తలను జైలుకు పంపినట్టు సీఐ రేణుకా రెడ్డి తెలిపారు. 29 న బుధవారం మధ్యాహ్నం అందాజా 12 గంటల సమయంలో శంకరంపేట్ ఎస్సై మరియు సిబ్బంది వాహన తనిఖీలు చేస్తుండగా చీలపల్లి బ్రిడ్జి వద్ద ఒక బలెనో కార్ నెంబరు TS08FF 3047 గల కారును ఆపి తనిఖీ చేయగా అందులో 30 లీటర్ల ఖాళీ డబ్బాలు 6 ఉన్నాయి కార్లో ముగ్గురు వ్యక్తులు ఉన్నారు వారి పేర్లు 1) సబవత్ రాహుల్ వనపర్తి జిల్లా రెండో వ్యక్తి పేరు కురుమ గణేష్ కామారెడ్డి జిల్లా లింగంపేట్ మూడో వ్యక్తి తోకల నాగరాజు మహబూబ్నగర్ జిల్లా అడ్డకల్ మండల్ అని తెలిపినారు కారులో డబ్బాల గురించి విచారించగా వాళ్లు పొంతనలేని సమాధానాలు చెప్పడంతో వారిని కారుతో సహా పీఎస్ కు తీసుకొచ్చి విచారించగా వారు తెలిపినది ఏమనగా వారందరూ హైదరాబాదులో కూకట్పల్లి ఏరియాలో నివాసం ఉంటున్నారని తెలిపి ఆటో డ్రైవింగ్ చేస్తూ మరియు కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపి వాటి వల్ల వచ్చే డబ్బులు వారికి జల్సాలకు సరిపోవడం లేదని ఈజీగా డబ్బు సంపాదించడం కొరకు ఏదైనా దొంగతనం చేద్దామని ముగ్గురు కలిసి నిర్ణయించుకొని వారికి తెలిసిన బోరబండ కు చెందిన అన్వర్ అనే వ్యక్తి పరిచయంతో డీజిల్ దొంగతనం చేయడం ప్రారంభించినారు వీరు రోడ్డు పక్కన పార్క్ చేసిన లారీలలో డీజిల్ దొంగ దొంగలించి అన్వర్ అనే వ్యక్తికి బోరబండలో అమ్మి ఆ డబ్బులతో జల్సాలు చేయడం ప్రారంభించారు

అదేవిధంగా అక్టోబర్ 22 న నిజాంపేటలో?

TS 08FF 3047 నెంబరు గల బలేనో కారు అద్దెకు తీసుకొని ఔటర్ రింగ్ రోడ్ ఏరియాలో మరియు జోగిపేటలో డీజిల్ లారీల నుండి దొంగిలించి అన్వర్ కు అమ్మడం జరిగింది తర్వాత 25 తేదీ రోజు నడిరాత్రి అదే కారు తీసుకొని శంకరంపేట వచ్చి శంకరంపేట చర్చి కాంపౌండ్ లోని జుగాల్పూర్ నారా గౌడ్ యొక్క టిప్పర్ల నుండి 6 డబ్బాలలో 150 లీటర్ల డీజిల్ మరియు వారి యొక్క గోదాం తాళం పగలగొట్టి లోపల ఉన్న ఒక పాత బ్యాటరీ మరియు లారీ జాక్ దొంగిలించి డీజిల్ను బోరబండలోని అన్వర్ కు అమ్మినాము అని బ్యాటరీ మరియు జాక్ తమ వద్ద ఉన్నాయని తెలిపినారు ఈ ముగ్గురు డీజిల్ దొంగలను ?

అరెస్ట్ చేసి మ్యాజిస్ట్రేట్ ముందు హాజరుపరిచి రిమాండ్ కు తరలించడం జరుగుతుంది. నాలుగో నిందితుడు అన్వర్ పరారీలో ఉన్నాడు.

# తూప్రాన్ నుండి శబరిమల వరకు అయ్యప్ప స్వాములు పాదయాత్ర

### పాదయాత్ర ప్రారంభించిన అయ్యప్ప దేవాలయం గురుస్వామి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్





**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 20:** తెలంగాణ రాష్ట్రంలోనే మరో శబరిమలగా నంప్రనిద్ధమైన పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో మాలాధారణ ధరించిన ఏడుగురు అయ్యప్ప స్వాములు గురువారం నుండి తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం వరకు పాదయాత్రను చేపట్టారు, మొదటగా అయ్యప్ప స్వామి దేవాలయంలో దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి, బజార్ రూపేష్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఇరుముడులు కట్టుకొని పాదయాత్రను ప్రారంభించారు, ఈ పాదయాత్ర కార్యక్రమానికి గురుస్వామి మామిండ్ల యాదగిరి నిర్వహణ చూస్తున్నారు, ఈ సందర్భంగా తూప్రాన్ 3 అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ గురుస్వామి, రూపేష్ గురుస్వాములు మాట్లాడుతూ, శబరిమల సన్నిధానంలో నెలకొని ఉన్న శబరిగిరీషిని దీవెనలతోనే తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం నుండి ఏడుగురు అయ్యప్ప స్వాములు పాదయాత్ర ప్రారంభించడం గొప్ప విశేషమని వారు అభిప్రాయపడ్డారు, ఈ అయ్యప్ప స్వాముల పాదయాత్ర ఈనెల 30 నుండి తూప్రాన్ నుండి మొదలై డిసెంబర్ 8వ తేదీ వరకు శబరిమల అయ్యప్ప స్వామి సన్నిధానం కు చేరుకుంటారని అంటున్నారు, ఈ పాదయాత్ర కార్యక్రమాన్ని తూప్రాన్ అయ్యప్ప స్వామి దేవాలయం గురుస్వామి చిన్నలింగు శ్రీనివాస్ గౌడ్ ఆశీస్సులతో ప్రారంభించారు, పాదయాత్ర మొదలుపెట్టిన అయ్యప్ప స్వాములకు దారి పొడవునా అనేకమంది భక్తులు స్వామి పాదం చేసుకోవడం జరిగింది, ఈ పాదయాత్రలో చాప కనకరాజు గురుస్వామి, బక్క శివ గౌడ్ స్వామి తో పాటు మరో ముగ్గురు అయ్యప్ప స్వాములు ఉన్నారు,

# ఏసీబీకి చిక్కిన మెదక్ ట్రాన్స్కో డీఈ



**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి):** పాపన్నపేట మండలం సీతానగరం కు చెందిన పాప గారి భాస్కర్ ఫౌల్ట్రీ ఫామ్ లో ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకోగా అందుకు మెదక్ ట్రాన్స్కో డీఈ షేక్ షరీఫ్ చాంద్ బాషా రూ. 40 వేలు డిమాండ్ చేశాడు. ఇందుకుగాను రైతు నాలుగు రోజుల క్రితం డిజిటల్ పేమెంట్ ద్వారా రూ 9 వేలు చెల్లించి రూ. 21 వేలు గురువారం ఇస్తానని చెప్పాడు. ఒప్పందం ప్రకారం డీఈ డబ్బులు ఇవ్వాలని అడగగా బాధిత రైతు ఏసీబీ నీ ఆశ్రయించాడు. అధికారులు పక్కాగా వల వేసి రూ. 21 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకు న్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తో పాటు సిబ్బంది ఉన్నారు. సదరు ట్రాన్స్కో అధికారి పై కొంత కాలంగా అవినీతి ఆరోపణలు వచ్చిన సంబంధిత శాఖ చర్యలు తీసుకోలేదు.

# శుక్రవారం పోలీస్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ:ఎస్సై మహేష్

**సిర్గాపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రంలో పోలీస్ ఆధ్వర్యంలో శు క్రవారం నాడు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమానికి అందరూ హాజరు కావాల్సింది గా సిర్గాపూర్ ఎస్సై మహేష్ కోరారు. ఈ రన్ చిమల్ పాడ్ రోడ్డులో నిర్వహించడం జరుగుతుందని దీనిని అందరు సద్వినియోగం చేసుకోవాలని సిర్గాపూర్ ఎస్సై మహేష్ కోరారు. ఉదయం 8:00 గంటలకు జడ్పీహెచ్ఎస్ పాఠశాల నుండి ప్రారంభిం చానున్నారు. దీనికి అందరు ఆహ్వానితులని ఎస్సై మహేష్ అన్నారు.



# ఉపాధ్యాయుల సర్దుబాటు.. నగుబాటు

- ఉన్నతాధికారుల ఉత్తర్వులు బుట్ట దాఖాలు
- కలెక్టర్ ,డిఈఓ ల అదేశాలు బేఖాతర్
- ఇష్టారీతిగా వ్యవహరిస్తున్న మండల విద్యాధికారి, కాంప్లెక్స్ హెచ్ఎంలు
- ప్రాథమిక పాఠశాలల్లో పడిపోతున్న ప్రమాణాలు
- ఎంఈఓ ,కాంప్లెక్స్ హెచ్ఎంల మధ్య కొరవడిన సమన్వయ లోపం

**టేక్మాల్ (ప్రజాజ్యోతి) అక్టోబర్ 30:** మండల పరిధిలో 40 ప్రాథమిక ,6 ప్రాథమికోన్నత 7 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. దీంట్లో 15 ప్రాథమిక పాఠశాలలో ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉండేవి, పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా కలెక్టర్ ,డీఈఓ ల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయుల సర్దుబాటును చేస్తూ విద్యార్థుల ,ఉపాధ్యాయుల నిష్పత్తికి అనుగునంగా ప్రక్రియను మూడు నెలల కిందటే పూర్తి చేశారు. అయితే కలెక్టర్, డీఈఓ ఉత్తర్వులను బుట్ట దాఖలు చేస్తూ ఎంఈఓ ,కాంప్లెక్స్ హెచ్ఎంలు వ్యవహరిస్తున్న తీరు విడ్డూరంగా ఉంది.



ముఖ్యంగా సర్దుబాటు చేయవలసిన ప్రాథమిక పాఠశాలల ఎస్జిటి లను సొంత అవసరాల కోసం ఉపయోగించుకోవడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. దాదాయిపల్లి , దండువానికుంట తాండ మరియు మెరుగువానికుంట తాండాలలో సర్దుబాటు చేయబడ్డ టీచర్లను ఎంఈఓ కాంప్లెక్స్, హెచ్ఎంలు ఇష్టారీతిగా వాడుకోవడం వల్ల సదరు పాఠశాలల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఉపాధ్యాయులను బోధనేతర పనులలో వినియోగించడం అందులోను వ్యక్తిగత పనులకు వాడుకోవడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. ఇందులో బాగంగా దండువానీకుంట తాండా 23 మంది విద్యార్థులు ఉండగా ఈ పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. కానీ ఒక ఉపాధ్యాయుడు మాత్రమే విద్యార్థులకు బోధన చేస్తున్నాడు. మరో ఉపాధ్యాయుడినీ ఎల్లుపేట కాంప్లెక్స్ హెచ్ఎం బోధనేతర పనులకు వాడుకుంటున్నాడు. ఇది ఇలా ఉంటే ఉన్నత విద్యాభ్యాసం కోసం సెలవులల్లో భాగంగా వెంకటాపూర్, పిఎస్ టేక్మాల్ , పల్వంచ, బొడ్మట్ పల్లి, దాదాయిపల్లి లలో ఏకంగా 5 మంది ఉపాధ్యాయులు సెలవుల్లో వెళ్లడం వలన సమస్య మరింత ఝటిలమైంది .ఈ సమస్యను జిల్లా అధికారులు సమీక్షించి పరిష్కరించాలని ఆయా గ్రామాల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్లు, తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

**ఎంఈఓ వివరణ :** ఈ విషయంపై ఎంఈఓ సుజాత ను వివరణ కోరగా రూల్స్ ప్రకారమే ఉపాధ్యాయుల సర్దుబాటు జరిగిందని అన్నారు.

కాంప్లెక్స్ హెచ్ఎం వివరణ: హెచ్ఎం ప్రసన్న వందన ను వివరణ కోరగా నేను ఇప్పుడిప్పుడే తెలుసుకుంటున్నాను ఏదైనా ఉంటే ఎంఈఓ గారి ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటున్నామని బదులిచ్చారు.



# మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించిన బి ఆర్ఎస్ నాయకులు

**శివ్వంపేట ప్రజాజ్యోతి అక్టోబర్ 20:** తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు నారాయణరావు రెండు రోజుల క్రితం అనారోగ్య కారణాలవల్ల మరణించిన విషయం అందరికీ తెలిసిందే,విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా శివంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పెంజర్ల నరసింహ యాదవ్, బజారు ప్రవీణ్ రెడ్డి తదితరులు కలిసి గురువారం నాడు హైదరాబాద్ నగరంలోని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది, ఈ సందర్భంగా హరీష్ రావు తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు పెంజర్ల నరసింహ యాదవ్ , ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర మాజీమంత్రి సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు తండ్రి నారాయణరావు ఆకస్మికంగా మరణించడం చాలా బాధాకరమని వారు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు,, మాజీ మంత్రి హరీష్ రావు వారితో మాట్లాడుతూ తన తండ్రి మరణించడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు,,తన తండ్రి మరణ వార్త విని పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త తమ ఇంటికి వచ్చి తనకు తోడుగా ఉండడం ధైర్యం కల్పిస్తుంది అన్నారు

# ఉపాధి హామీ కూలీలు ఈనెల 31వరకు

**ఆధార్ ఈకెవైసి చించుకోవాలి: ఏపివో బస్వరాజ్**

**సిర్గాపూర్ అక్టోబర్ 30 (ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల కేంద్రం, మండల పరిధిలో ఉపాధి హామీ కూలీలు ఆధార్ ఈ కెవైసికి ఈనెల 31 చివరి తేదీ కాబట్టి ఈ కెవైసి తప్పని సరి చేయించు కొవాలని ఏపిఓ బస్వరాజ్ కోరారు. ఇప్పటివరకు 79.1% సద్వినియోగించు కన్నారని, మిగతావారు ఈ నెల 31 శుక్రవారం వరకు గడువు ఉందని తప్పకుండ చెయించుకోవాలని కోరారు. అలాగే సిర్గాపూర్ మండల పరిధిలో ఉపాధి కూలీలు ఆధార్ ఈ కెవైసి చేయించుకొని వారు ఎవరైనా ఉంటే తమ తమ గ్రామపంచాయతీ వద్దకు వచ్చి చేయించు కోవాలని, లేకుంటే ఉపాధి హామీ పథకానికి అనర్హులని అన్నారు. చేయిం చుకొని వారు శు క్రవారం చివరి రోజు కాబ్బట్టి అందరు సద్వినియో గించు కోవాలని ఏపివో బస్వరాజ్ కోరారు.



# నవంబర్ 1న జోగిపేటలో కార్తీక దీపోత్సవం

- హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలి
- పిలుపునిచ్చిన జోగిపేట ధార్మిక సేవా సమితి

**అందోలు, అక్టోబర్ 30, (ప్రజా జ్యోతి):** కార్తీక మాసం సందర్భంగా జోగిపేటలో నవంబరు 1న నిర్వహించే కార్తీక దీపోత్సవంలో హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని జోగిపేట దార్మిక సేవా సమితి సభ్యులు పిలుపునిచ్చారు. ధార్మిక సేవా సమితి సభ్యులు ఓ ప్రత్యేక ప్రకటనలో కార్యక్రమ వివరాలు తెలుపుతూ.. వీర హనుమాన్ మందిరం మధ్యరంగం వద్ద శనివారం సాయంత్రం కార్తీక దీపోత్సవం నిర్వహిస్తామన్నారు. హిందూ బంధువులు యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరు కావాలన్నారు. కార్తీక దీపోత్సవం సందర్భంగా జోగిపేట ధార్మిక సేవా సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా సహస్ర గళార్చన, ఆధ్యాత్మిక గురువుల ప్రవచనం కూడా జరిపిస్తామన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి హిందూ బంధువులు స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

